వివేక్.. బిజినెస్‌మెన్ మాత్రమే

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్

- రైతుల సమస్యలపై అవగాహనే లేదు
- భీమారం మండలంలో 20 శాతం ధాన్యమే కొనుగోలు చేశారు
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజ్ కుమార్

భీమారం, మే 19 : చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్.. ఒక బిజినెస్‌మెన్ మాత్రమేనని, రైతుల కష్టాలు తెలియవని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ విమర్శించారు. భీమారం మండల కేంద్రం లోని కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తున్నదన్నారు. మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పదవిలో ఉన్నప్పుడు మే వరకు 80 శాతం వరిధాన్యం కొనుగోలు చేశారని, కానీ, ఇప్పుడు 20 శాతమే కొనుగోళ్లు చేశాని విమర్శించారు. తన కుమారుడికి మద్దతుగా ప్రచారం చేసేందుకు సమయం ఉంది కానీ, అకాల వర్షంతో ధాన్యం తడిస్తే రైతులకు అండగా ఉండేందుకు సమయం లేదా అని ప్రశ్నించారు. బిజినెస్ చేసేందుకు ప్రపంచాన్ని చుట్టే సమయం ఉందికానీ, రైతులను పరామర్శించేందుకు లేకపోయిందని విమర్శించారు. గతంలో బాల్క సుమన్.. తన తండ్రి ఐసీయూలో ఉన్నా చెన్నూర్ ప్రజలకు అందుబాటులో ఉండి, ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించారని, లారీలను తెప్పించి తడిసిన ధాన్యాన్ని సైతం తరలించారని గుర్తుచేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మద్దికల్ మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాము, కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఆకుదారి రాజన్న, మాజీ ఉప సర్పంచ్ దుర్గం లాజర్, నాయకులు చింతం తిరుపతి, కలగూర రమేశ్, అనపర్తి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


వాంకిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987—88బ్యాచ్ విద్యార్థులు

రామకృష్ణాపూర్ : 1998-99 పదోతరగతి విద్యార్థులతో నాటి ఉపాధ్యాయులు

అ'పూర్వ' సమ్మేళనాలు

వాంకిడి, మే 19 : వాంకిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-88 బ్యాచ్.. ఒక్క చోట చేరింది. 37 ఏండ్ల తర్వాత అ'పూర్వ' సమ్మేళనం ద్వారా ఒక్కటైంది. అందుకు ఆదివారం అదే పాఠశాల వేదికైంది. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. రోజంతా సంతోషంగా గడిపారు. అనంతరం చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, లచ్చిరెడ్డి, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వర్లు, రామగిరి నవీన్, హంసరాజ్, పెంటు, సదాం, ప్రభాకర్, మిలింధ్, సాగర్ గౌడ్, దుర్గం కేష్, లక్ష్మన్, ఏ.రావిప్రసాద్, అశోక్, గుర్నులే రాయణ, రాజ్‌కుమార్, కే.నారాయణ, హేమంత్, తిరుపతి, చిన్నన్న, తదితరులు ఉన్నారు.

'సీవీ రామన్'లో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

రామకృష్ణాపూర్, మే 19 : రామకృష్ణాపూర్ పట్టణంలోని సీవీ రామన్ ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు 25 ఏండ్ల తర్వాత (సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్) పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలు, అనుభవాలు నెమరువేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గురిజాల రవీందర్‌రావు, ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు పెద్దపల్లి ఉప్పలయ్య, చిరంజీవి, రమేశ్, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. సుమారు 150 మంది సమ్మేళనంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, సందడి చేశారు. సింగరేణి జీవన విధానాన్ని ప్రతిబింబించేలా పాఠశాల కరస్పాండెంట్, రచయిత గురిజాల రవీందర్‌రావు రాసిన బొగ్గు రవ్వలు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఘనంగా శ్రీనివాస కల్యాణం

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

మందమర్రి రూరల్, మే 19 : పట్టణం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి అనంత చార్యులు ఆధ్వర్యంలో మూడ్రోజులుగా వేడుకలు కొనసాగుతున్నాయి. భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. సింగరేణి ఏరియా జీఎం మనోహర్-సవిత దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. 108 జంటలతో సుదర్శన నరసింహ నవగ్రహ మహా హోమం పూర్తిశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏజీఎం నాగరాజు, సివిల్ డీజీఎం శ్రీనివాస్ దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు.

కోర్టు తీర్పుపై ఉమర్‌మియా సభ్యుల హర్షం

- ప్లాట్ల యజమానులకు అనుకూలంగా జడ్జిమెంట్
- భూ కబ్జాదారులకు తగిన శాస్తి..
- వివరాలు వెల్లడించిన సొసైటీ సభ్యులు

వివరాలు వెల్లడిస్తున్న సొసైటీ సభ్యులు

మంచిర్యాలటౌన్, మే 19 : ఎన్నో ఏండ్లుగా కోర్టు కేసులతో సతమతమవుతున్న ఉమర్‌మియా హౌసింగ్ సొసైటీ ప్లాట్ల వ్యవహారం.. హైకోర్టు తీర్పుతో కొలిక్కివచ్చింది. సొసైటీ భూములను కొనుగోలు చేసిన వారికి అనుకూలంగా జడ్జిమెంట్ రావడంతో వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాలలో ఆదివారం ఉమర్‌మియా సొసైటీ సభ్యులు, ప్లాట్ల యజమానులు కలిసి విలేకరు సమావేశంలో వివరాలు వెల్లడించారు. సొసైటీ అధ్యక్షుడు జుబేర్ అహ్మద్ (మినాజ్), ఉపాధ్యక్షుడు శ్రీపతి కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం నరేశ్ మాట్లాడుతూ.. మంచిర్యాల పట్టణంలోని రెండో టౌన్ ఉమర్ మియా కాలనీలో (1978లో) లేఅవుట్ అప్రువల్ అయిందన్నారు. 2008 నుంచి కొందరు భూ కబ్జాదారులు అనేక తప్పుడు కేసులు పెట్టారని, తప్పుడు పత్రాలు సృష్టించి, అమాయకులకు విక్రయించారని పేర్కొన్నా రు. ఈ లే అవుట్ కాలనీని సమస్యాత్మక ప్రాంతంగా సృష్టించారని తెలిపారు. బీడీలీవ్స్ కాంట్రాక్టర్ ఎస్ఏ హమీద్ ప్రభుత్వానికి డిఫాల్టర్ కాగా, ఆయనకు చెం దిన భూమిని రికవరీలో భాగంగా అమ్మి ఇవ్వాలని నిర్ణయించారని, భూముల వేలం పాటలో సొసైటీ దక్కించుకున్నదని వివరించారు. 12 ఎకరాల్లో 86 ప్లాట్లు ఏర్పాటుచేశారని, ఈ స్థలంపై దాదాపు 40కి పైగా కేసులు వేశారని తెలిపారు. ఇందులో ప్లాట్లు కొ న్న 17 మంది ఇంటి నిర్మాణం కోసం మున్సిపాలిటీ కి దరఖాస్తు పెట్టుకోగా, అనుమతులు రాలేదని, వా రంతా హైకోర్టును ఆశ్రయించారన్నారు. సాక్ష్యాదారా లు పరిశీలించిన హైకోర్టు.. సొసైటీ భూములు కొనుగోలు చేసిన వారికి అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించిందని చెప్పారు. ఇందులో 50 గుంటలు మున్సిపాలిటీకి ఇచ్చినట్లు తెలిపారు. కబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి, సొసైటీ భూములపై కేసులు వేశారని, కొనుగోలు చేసిన వారి నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఇద్దరు కౌన్సిలర్ల పాత్ర ఉన్నదని ఆరోపించారు. ఇప్పటికే డబ్బులు ఇచ్చి మోసపోయిన వారంతా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. తమ కేసును కోర్టులో వాదించి 86 మంది ప్లాట్ల యజమానులకు న్యాయం చేసిన అడ్వకేట్ రాధాకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు చెక్క రాజన్న, ఎండీ హైదర్, ఆకుల బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

బుద్ధిస్ట్ మాహర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జైనూర్, మే 19 : బుద్ధిస్ట్ మాహర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు కాంబ్లె అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో బుద్ధిస్ట్ మాహర్ కులస్తులు 100 ఏండ్ల నుంచి ఉంటున్నామని, ఎలాంటి సౌకర్యాలూ లేవని, ప్రభుత్వ పథకాలు వర్తించడంలేదని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

బెల్లంపల్లి, మే 19 : పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన బొల్లి ఓదే లు (35) ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. బెల్లంపల్లి బస్తీలోని ఓ ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, పునరుద్ధరణ కోసం ఓదేలు సింగరేణి విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఒక్కసారిగా షాక్ తగిలింది. గమనించిన బస్తీవాసులు వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఓదేలుకు భార్య, బిడ్డ, కొడుకు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

కొనుగోలు కేంద్రం సందర్శన

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

దహెగాం, మే19 : మండలంలోని లగ్గాం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు సందర్శించారు. రెండు నెలల నుంచి కాంటాలు పెట్టడం లేదని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెలాఖరులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని, లేకపోతే నియోజవర్గ రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం రైతులకు చెప్పేదోటి చేసేదోటని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోండ్ర తిరుపతిగౌడ్, సీఈవో బక్కయ్య, ఇన్‌చార్జి జీవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

కాసిపేట, మే 19 : కాసిపేట మండలం సోమగూడెం శిశు మందిర్ క్రీడా మైదానంలో ఆదివారం వాకర్స్, క్రీడాకారుల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వాకర్స్, క్రీడాకారులు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, క్రీడాకారులు సంకె రవి, బైరగోని సిద్దయ్య, అజ్మీరా శ్రీనివాస్, బోగె పోశం, ఎస్ శ్రీనివాస్, సదానందం, రాజలింగు, చిలుముల శ్రీనివాస్, చెన్నూరి శ్రీనివాస్, కౌశిక్, వర్షిత్, ప్రేంకుమార్, అనిల్ కుమార్, సాయి తేజ, చరణ్ తదితరలు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, మే 19 : మండల కేంద్రంలో సీపీఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుక లు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్‌కుమార్, మండల నాయకులు లచ్చాగౌడ్, రాజలింగు, రమేశ్, ఎల్లయ్య, మహేశ్వరి, శ్యామల, తారాబాయ్, బాపు, వెంకటేశ్, సునీత, గంగామణి, సుజాత పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, మే 19 : మండలంలోని కోయపోషగూడెంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్‌కుమార్, మండల నాయకులు లచ్చాగౌడ్, రాజలింగు, రమేశ్, ఎల్లయ్య, మహేశ్వరి, శ్యామల, తారాబాయ్, బాపు, వెంకటేశ్, సునీత, గంగామణి, సుజాత పాల్గొన్నారు.

కాసిపేట : సుందరయ్యకు నివాళులర్పిస్తున్న వాకర్స్, క్రీడాకారులు

దండేపల్లి : కోయపోషగూడెంలో..

తాండూర్‌లో..

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

CHANGE OF NAME
By This deed I, the under signed **ALURI MAGGIDI SRINAVAS REDDY S/o. ALURI MAGGIDI NARSA REDDY** R/o. H.no.1-91, Siddalakunta Village, Mdl. Soan, Nirmal District, Telangana Pin 504105, have changed my name to **ALURI MAGGIDI SRINIVAS REDDY S/o. ALURI MAGGIDI NARSA REDDY** for all future purpose.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి, మే 19 : మున్సిపాలిటీ పరిధిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పలు కాలనీలకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ బెల్లంపల్లి టౌన్ ఏఈ బొంకూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బజార్ ఏరియా రోడ్ నంబర్-2, 3, 4, కన్నాల బస్తీ, పోస్టాఫీస్ బస్తీ, గ్రౌండ్ బస్తీ, పెద్దనపల్లి, కాల్ టెక్స్ ఏరియాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే 11కేవీ ఆకెనపల్లి ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా సోమగూడెం, పాతబెల్లంపల్లి, ఆకెనపల్లి, బుచ్చాయిపల్లి, లింగాపూర్ గ్రామాల్లో.., 11 కేవీ బూదాఖుర్ధు ఫీడర్‌లో మరమ్మత్తుల కారణంగా చాకెపల్లిలో ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బెల్లంపల్లి రూరల్ ఏఈ రామ్ మనోహర్ తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాగజ్‌నగర్ పట్టణంలో..

కాగజ్‌నగర్, మే 19 : పట్టణంలోని విజయబస్తీ, సంఘం బస్తీ, రైల్వే స్టేషన్ రోడ్డులో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరపరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ పట్టణ ఏఈ కమలాకర్ తెలిపారు.

మందమర్రిలో..

మందమర్రి రూరల్, మే 19 : 11కేవీ టౌన్ 2, బొక్కలగుట్ట లైన్‌లో గల మందమర్రి మార్కెట్ ఏరియా, దీపక్ నగర్, శ్రీపతి నగర్, పాలచెట్టు, దొరల బంగ్లా, పులిమడుగు, బొక్కల గుట్ట, కోటేశ్వరరావు పల్లె పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మల్లేశం తెలిపారు. మరమ్మతుతో పాటు విద్యుత్ తీగల కింద చెట్ల కొమ్మలు తొలగిస్తామని పేర్కొన్నారు.

ఘనంగా ఉర్సు

సందల్‌ను ఊరేగిస్తున్న భక్తులు

సిర్పూర్(టీ), మే 19 : మండలకేంద్రం లోని సయ్యద్ తాలీబ్ అలీషా ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా రెండు రోజులు దర్గాలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో సిర్పూర్(టీ) ఎస్ఐ దికోండ రమేశ్ భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నల్ల పోచమ్మ బోనాలు

బెజ్జూర్, మే 19 : బెజ్జూర్ మండలంలోని కుకుడలో పూజారి కిష్టుబాయి ఇల్లారి వద్ద నల్ల పోచమ్మకు ఆదివారం బోనాలు ఘనంగా నిర్వహించారు. కొత్త కుండల్లో నైవేద్యం వండి బోనాలు సమర్పించారు. ఒగ్గువారు పట్టుబరిచి పట్నాలు తీశారు. ఈ బోనాలకు మహరాష్ట్ర నుంచి శంకర్ స్వామి హాజనవగా. పూజారి కిష్టుబాయి ఆధ్వర్యంలో పూజలు చేశారు.

ఊరేగింపుగా వస్తున్న గ్రామస్తులు

విప్లవ సంఘాలతోనే హక్కుల రక్షణ

శ్రీరాంపూర్, మే 19 : దేశం, రాష్ట్రంలో విప్లవ కార్మిక సంఘాలతోనే కార్మికుల హక్కులు రక్షించబడుతాయని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. ఏరియాలో కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం పోరాడి సాధించి పెట్టామని చెప్పారు. ఆర్కే-6 గుడిసెల్లో ఐఎఫ్‌టీయూ శ్రామిక భవన్ నిర్మాణానికి యూనయన్ నిర్ణయించి, మొదలు పెట్టిందన్నారు. సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు మాడుగుల సంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతి, అశోక్, అప్పారావు, సోమయ్య, సదానందం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కన్నెపల్లి, మే 19 : కన్నెపల్లి మండలం జన్కాపూర్ సబ్‌స్టేషన్ ఎదుట ఆదివారం బైకు అదుపుతప్పి కిందపడడంతో పెంచికల పేట మండలానికి చెందిన గడ్డం రాకేశ్ (23) అక్కడికక్కడే మృతిచెందాడు. కన్నెపల్లి ఎస్ఐ గంగారాం తెలిపిన వివరాల ప్రకారం.. రాకేశ్ తన బంధువులతో ఎల్లారం గ్రామంలోని పోచమ్మ తల్లి దేవాలయానికి వచ్చాడు. తన స్నేహితుడు శ్రీకాంత్‌తో చల్లని నీళ్ల కోసం జన్కాపూర్ వెళ్తుండగా, సబ్‌స్టేషన్ వద్ద బైక్ అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో రాకేశ్‌కు తీవ్ర గాయాలవగా అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీకాంత్‌కు గాయాలవడంతో దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆత్మహత్య

కాగజ్‌నగర్, మే 19 : పట్టణంలోని రైల్వే స్టేషన్ చివరలో రైలు పట్టాల పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆదివారం రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ కే సురేశ్ తెలిపారు. మంచిర్యాల నుంచి బల్లార్ష వైపు వెళ్లే రైలుకు ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకొని ఉంటాడని భావిస్తున్నారు. మృత దేహాన్ని సిర్పూర్ (టి)లోని మార్చురి గదిలో భద్రపరిచినట్లు ఆయన చెప్పారు.

మూఢనమ్మకాలపై అవగాహన

వేమనపల్లి, మే 19 : మండలంలోని మంగెనపల్లిలో శనివారం రాత్రి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు, షీ టీం, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. నీల్వాయి ఎస్ఐ శ్యాంపటేల్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మవద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు.

ఈఎంఆర్ఎస్‌లో దరఖాస్తులు

ఆసిఫాబాద్ టౌన్, మే19 : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకులంలో 11వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కాగజ్‌నగర్ ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ సాయిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చెసుకున్న విద్యార్థులు ఈ నెల 24న ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

క్యాంపస్ సెలక్షన్స్

నియామక పత్రాలతో విద్యార్థులు

నస్పూర్, మే 19 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం ఎంఎస్ఎస్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపస్ సెలక్షన్స్ చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని అభినవ స్వచ్ఛంద సంస్థ, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సింగేరణి మాస్టర్ మోటివేటర్స్, వివేకవర్ధిని విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. ఇందులో 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉచిత విద్య, భోజన వసతితో పాటు జీతంతో కూడిన ఉద్యోగం కోసం జరిగిన ఎంపికలో 10 మంది ఎంపికయ్యారని, వారికి నియామక పత్రాన్ని అందజేశామని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభినవ సంతోష్‌కుమార్, నవీన్‌రెడ్డి, సతీశ్, సాయినాథ్, ఆకాశ్, ప్రిన్సిపాల్ మణిబాల పాల్గొన్నారు.

పీవీటీజీ కళాశాలలో ప్రవేశాలు

ఆసిఫాబాద్ టౌన్, మే19 : గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీవీటీజీ గిరిజన గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పీటీజీ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ సురేశ్ తెలిపారు. హైదరాబాద్‌లోని హయత్‌నగర్ పీవీటీజీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందడానికి ఉమ్మడి ఆదిలాబాద్‌లోని కోలాం, తోటి, మన్నే(కోలవార్) తెగలకు చెందిన 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 95339 78080, 9440398993, 990823 4978, 96408 53914 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జిల్లా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంజీవ్‌కుమార్

రెబ్బెన, మే 19 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని ఎస్వీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ దీకొండ సంజీవ్‌కుమార్‌ను ఎన్నుకునట్లు జిల్లా అధ్యక్షుడు దేవభూషణం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో తన సేవలు గుర్తించి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని సంజీవ్‌కుమార్ అన్నారు.

అందుబాటులో జీలుగా విత్తనాలు

రెబ్బెన, మే 19 : మండల కేంద్రంలోని రెబ్బెన ప్రాథమిక సహకార సంఘంలో జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రెబ్బెన ఏవో మంజుల ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీలుగా విత్తనాలు అవసరం ఉన్న రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. 30 కిలోల బ్యాగు ధర రూ.1,116 ఉందని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

మంచిర్యాల ఏసీసీ, మే 19 : మంచిర్యాల పట్టణంలోని మైత్రీ యోగా ప్రకృతి చికిత్సా కేంద్రంలో ఆదివారం మైత్రీ యోగా కేంద్రం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం విజయవంతమైనట్లు నిర్వాహకులు తెలిపారు. మంచిర్యాల బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మైత్రీ యోగా ప్రకృతి చికిత్సా కేంద్రం నిర్వాహకులు సుకుమార్, సమీరకు తెలుపగా, స్పందించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రీ యోగా ప్రకృతి చికిత్సా కేంద్రం నిర్వాహకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, హైటెక్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, హైటెక్ సిటీ కాలనీవాసులు పాల్గొన్నారు.